

తెలంగాణచౌక్: సిరిసిల్ల పట్టణంలోని వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తెలంగాణచౌక్: సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలోని బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ముస్తాబాద్: ఆవునూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



గంభీరావుపేట: మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

- జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన సంబురాలు
- మొదటిరోజు ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శనివారం ఎంగిలిపూల బతుకమ్మను పేర్చిన మహిళలు, ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణలో ఆడిపాడారు. యువతులు కోలాటాలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ముత్తయిదువలు వాయినాలు ఇచ్చి పుచ్చుకొన్నారు. పలు గ్రామాల్లో ప్రభుత్వం అందించిన చీరెలతో మహిళలు బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు.

– రాజన్న సిరిసిల్ల నెట్‌వర్క్, అక్టోబర్ 14



ఇల్లంతకుంట: మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండల కేంద్రంలో మార్కెట్ వీధిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోనరావుపేట: ధర్మారం గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేములవాడ రూరల్: నూకలమర్రిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తెలంగాణచౌక్: సిరిసిల్ల పట్టణంలోని ఆర్యవైశ్యభవనంలోని బతుకమ్మలు ఆడుతున్న మహిళలు

# రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- మున్నూరుకాపు సంఘం నేతల డిమాండ్
- దిష్టిబొమ్మలు దహనం చేసి నిరసన



వేములవాడ: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సంఘం నాయకులు



సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సంఘం నాయకులు

వేములవాడ/సిరిసిల్ల టౌన్/ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 14: మున్నూరుకాపు సామాజికవర్గానికి టీపీసీసీ మాజీ చీఫ్, సీనియర్ బీసీ నాయకుడు పొన్నాల లక్ష్మయ్యపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన తెలిపారు. కాళ్లతో తన్ని.. దిష్టిబొమ్మపై బూడిద చల్లారు. మున్నూరుకాపు ముద్దుబిడ్డ అయిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ రోజు రేవంత్‌రెడ్డి ఉన్న టీపీసీసీ హోదాలో గతంలో ఎంతో మంది మున్నూరుకాపు బిడ్డలు ఉన్నారన్నారు. నీ కాంగ్రెస్ పార్టీని నడిపించిన చరిత్ర మున్నూరుకాపులదేనన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే తెలంగాణలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఒజ్జల అగ్గిరాములు, కౌన్సిలర్లు కల్లూరి రాజు, ఆకుల కృష్ణ, బీఆర్‌ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు బత్తుల వనజ, నాయకులు ఆకుల సత్యనారాయణ, కల్లూరి మధు, శ్రీకాంత్‌పటేల్, తదితరులు ఉన్నారు.

- ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడు నంది కిషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇక్కడ సంఘం నాయకులు వర్స కృష్ణహరి, బండారి బాల్‌రెడ్డి, సిరిపురం రాజిరెడ్డి, ఉప్పుల మల్లేశం, జంగిటి సత్తయ్య, జవ్వాజి రామస్వామి, మీసం రాజం, మేడిశెట్టి శ్రీనివాస్, ఉప్పుల రాజిరెడ్డి, తడుకల దేవరాజు, మేడిశెట్టి మల్లేశం, కర్ల శేఖర్, బోనాల శ్రీధర్, వంజరి ప్రవీణ్. తదితరులు ఉన్నారు.
- వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం పట్టణాధ్యక్షుడు బింగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్ రెడ్డి వెంటనే పొన్నాలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## రామన్నకు లక్షకు పైగా మెజార్టీ తేవాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 14: అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీ తేవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి పిలుపునిచ్చారు. శనివారం తంగళ్లపల్లి మండలం నేరేళ్లలో బూత్ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బూత్ స్థాయిలో గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఇక్కడ సర్పంచ్ బొబ్బల మంజుల, మల్లేశంయాదవ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొడూరి శ్రీనివాస్, ఎంపీటీసీ మీసాల కళ, కృష్ణ, దివ్యాంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొంతినేని చంద్రరావు, నేరెళ్ల సింగిల్‌విండో డైరెక్టర్ తాంద్ర రవీందర్‌రావు, కోల గోపాల్, మాజీ సర్పంచ్ చెప్యాల ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు అనిల్, రవీందర్‌రావు, మేశినేని వెంకట్రావు, మారవేని మల్లేశం, నారాయణ చందు, పసుల ఈశ్వర్‌కుమార్, కోల కనకరాజు ఉన్నారు.

## ఎన్నికల్లో పొరపాట్లు లేకుండాచూసుకోవాలి: ఎస్పీ

తెలంగాణ చౌక్, అక్టోబర్ 14: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సెక్టోరల్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీవీటీ బృందాలకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. అసెంబ్లీ ఎలక్షన్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులకు సంపూర్ణ పరిజ్ఞానం ఉండాలని, ఒకటికి రెండ్లు సార్లు విషయాలు తెలుసుకోని పకడ్బందీగ్ అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఐదు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింతగా ముమ్మరం చేయాలని ఆదేశించారు. శిక్షణలో ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రాచారి, రవికుమార్, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్ఐలు ఉన్నారు.